పోరాట యోధుడు పాపన్న

మహబూబాబాద్ అర్బన్: మానుకోట మున్సిపల పరిధిలోని ఈదులపూసపల్లిలో సాయుధ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఆదివారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కోల యాదగిరి, కుల పెద్దలు మనుష్యులు నర్సయ్య, పాల్గొన్నారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పాపన్న జయంతి నిర్వహించారు.

దంతాలపల్లి: మండలకేంద్రంలోని అంబేడ్కర్ కూడలిలో ఆదివారం సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గోపా సంఘం నాయకులు కుర్ర శ్రీనివాస్‌గౌడ్, చీకటి మహేశ్, గుర్రం వెంకన్న, పాల్గొన్నారు.

గార్ల: సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఆదివారం గార్లలో గౌడసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సమ్మయ్యగౌడ్, కృష్ణగౌడ్, కుమార్‌గౌడ్, రాముడుగౌడ్ పాల్గొన్నారు.

నెల్లికుదురు: మండల కేంద్రంలో పాపన్న విగ్రహం వద్ద కల్లుగీత కార్మిక సంఘం, గోపా సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

కురవి: బహుజన విప్లవకారుడు సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ అని మోకుదెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిగె భద్రసేనాగౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని తట్టుపల్లి గ్రామంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్, సంఘాల నాయకులు పాల్గొన్నారు. సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన చైతన్య వేదిక వ్యవస్థాపకుడు గుగులోత్ కిషన్‌నాయక్, యానాల గంగాధర్ రెడ్డి, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

పెద్దవంగర: మండల కేంద్రంలోని ఎక్స్‌రోడ్డు వద్ద పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శ్యామ్, వినోద్ గౌడ్, బొమ్మర వెంకన్న పాల్గొన్నారు.

గూడూరు: మండలంలోని సీతానగరం గ్రామంలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మొగులగాని రాజయ్య, పగిడిపల్లి రవికుమార్‌గౌడ్, గుండగాని ఎల్లయ్యగౌడ్, బాలగాని దేవేందర్ పాల్గొన్నారు.

తొర్రూరు: బహుజనుల ఆశాజ్యోతి సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాల సాధనకు పాటుపడాలని జనగామ ఏసీపీ కొండం పార్థసారథిగౌడ్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో గౌడ సహకార పరపతి సంఘాల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పాపన్నగౌడ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, అనుమాండ్ల తిరుపతిరెడ్డి, గౌడ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కేసముద్రం: కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలోని కేజీఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాపన్న జయంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అదే విధంగా ఇనుగుర్తి మండల కేంద్రంలో పాపన్న జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చిర్ర యాకాంతంగౌడ్, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్, కేసముద్రం సొసైటీ చైర్మన్ దికొండ వెంకన్న పాల్గొన్నారు.


మహబూబాబాద్ అర్బన్: ఈదులపూసపల్లిలో..


గార్ల: నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు


తొర్రూరు: నివాళులర్పిస్తున్న సంఘాల నాయకులు


కురవి: సీరోలు మండలం కొత్తూరులో...


గూడూరు: సీతానగరంలో..


పెద్దవంగరలో..


కురవి: తట్టుపల్లిలో..


దంతాలపల్లిలో..

క్లుప్తంగా

ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి



దంతాలపల్లి: ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆదివారం ఎమ్మెల్యే సతీసమేతంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేకు ముదిరాజ్‌లు జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజు సంఘం అధ్యక్షుడు బాద నర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టు నాయక్, యాకన్న, సతీష్, బాలాజీ, నెల్లూరి రవి, తదితరులు పాల్గొన్నారు.

భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలి



మహబూబాబాద్ అర్బన్: ఎస్సీ ఉపవర్గీకరణ చేసుకునే వెసులుబాటును రాష్ట్రాలకు కల్పిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ ఈనెల 21న జరిగే భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని మాలమహానాడు వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కోకన్వీనర్ పిల్లి సుధాకర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలల్లో ఆదివారం ఆయన మాట్లాడారు. రాజ్యాంగ సవరణ జరగకుండా వర్గీకరణ ఎలా సాధ్యం అని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్, రాష్ట్ర నాయకులు బెజ్జం ఐలయ్య, జిల్లా నాయకులు చిట్టిమళ్ల మహేష్, కందుకూరి వెంకటాద్రి, నాయిని భరత్ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



దంతాలపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాస్‌లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజపల్లి వీరన్న అన్నారు. హామీల అమలు కోసం ఈనెల 22న తలపెట్టిన చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని ఆదివారం వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ.. ఎంతో గొప్పగా ప్రచారం చేసుకున్న రైతు రుణమాఫీలో కేవలం 45శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందన్నారు. రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయాలని, రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఊడుగుల రాములు, సెగ్గం యాకయ్య, దూదిమెట్ల లింగయ్య, గంద్ర ప్రవీణ్, ఊడుగు మధు, మహేష్ పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులకు శాపం సీపీఎస్'



మహబూబాబాద్ అర్బన్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి అన్నారు. జిల్లా కేంద్రంలో కంకరబోర్డు ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఈనెల 23న అన్ని మండల కేంద్రాల్లో నిరసన చేసి, జీఓ నంబర్ 28 పత్రాలను దగ్ధం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బ్లాక్ డేగా పాటించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, జిల్లా అధ్యక్షుడు పూసపాటి నాగముని, రఫిక్ పాల్గొన్నారు.

పేదల పక్షపాతి ఝాన్సీరెడ్డి



తొర్రూరు/తొర్రూరు రూరల్/పెద్దవంగర: బడుగు, బలహీనవర్గాల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి అని పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో ఝాన్సీరెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్, పండ్ల పంపిణీ, మహా అన్నదానం, రక్తదానం వంటి కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు నిరంజన్ రెడ్డి, హమ్యానాయక్, హరిప్రసాద్‌రావు, సుంచు సంతోష్, సోమరాజశేఖర్ పాల్గొన్నారు.

పాతతండా జీపీలో వైద్యశిబిరం ఏర్పాటు

సాక్షి ఎఫెక్ట్..

కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని పాతతండాజీపీలో చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు విషజ్వరాలతో, కాళ్లు, కీళ్ల నొప్పులు, నీరసంతో మంచంపట్టారు. ఈమేరకు ఆదివారం 'సాక్షి' దిన పత్రికలో 'మంచం పట్టిన పాత తండా' అనే శీర్షిక ప్రచురితమైంది. ఈ మేరకు ఇన్‌చార్జ్ డీఎంహెచ్ఓ మురళీధర్ ఆదేశాల మేరకు ఇనుగుర్తి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పాతతండాజీపీలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈమేరకు ఎంఎల్‌హెచ్‌పీ ప్రవీణ్ వైద్యసిబ్బందితో కలిసి, మొత్తం 66 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈమేరకు డెంగీ, మలేరియా టెస్టులు చేశారు. పలువురి రక్తనమూనాలను సేకరించారు. వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. కార్యక్రమంలో హెచ్ఈఓ భిక్షపతి, కార్యదర్శి అశోక్, ఏఎన్ఎం మంజుల, ఆశవర్కర్లు విజయ, సునీత, బుజ్జి, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.


రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

డీఎంహెచ్ఓ సందర్శన

ఇనుగుర్తిలోని ఎస్సీకాలనీలో తూళ్ల తరుణ్(3) అనే బాలుడు ఫిట్స్‌తో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు శనివారం బాధిత కుటుంబాన్ని ఇన్‌చార్జ్ డీఎంహెచ్ఓ మురళీధర్ సందర్శించాడు. బాలుడు ఎలా మృతి చెందాడని విచారణ జరిపారు.

12శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి


సదస్సులో మాట్లాడుతున్న సంజీవ్‌నాయక్

నెహ్రూసెంటర్: గిరిజనులకు ఇచ్చిన 12శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కట్టయ్య ఫంక్షన్ హాల్‌లో సంఘం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సదస్సు ఆదివారం వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల రిజర్వేషన్ల అమలు కోసం సెప్టెంబర్ 9 జరిగే చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా నూతన అధ్యక్షుడిగా గుగులోత్ నందులాల్‌నాయక్‌తో పాటు జిల్లాలోని 18మండలాలకు నూతన అధ్యక్షులను ప్రకటించారు. ఈ సదస్సులో మోతీలాల్, గణపతి, బాలకృష్ణ, రాంబాబు, వినోద్, పూజాబాయి, బాలాజీ, సుమన్ పాల్గొన్నారు.

తండాల్లో వైభవంగా తీజ్ వేడుకలు


మహబూబాబాద్ రూరల్: తీజ్ వేడుకల్లో పాల్గొన్న శంకర్‌నాయక్ దంపతులు


కురవి: తీజ్ వేడుకల్లో పాల్గొన్న యువతులు, నాయకులు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని దామ్య తండా గ్రామంలో తీజ్ పండుగ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు వినాయక తండాలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ దంపతులు పాల్గొని పూజలు చేశారు.

కురవి: మండల కేంద్రంలో గోర్‌బంజారాతీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తీజ్ నిమజ్జనోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భీమానాయక్, సంజీవనాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్‌రెడ్డి హాజరయ్యారు.

మహిళలపై దాడులను అరికట్టాలి

మహబూబాబాద్ అర్బన్: దేశంలో నిత్యం మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలను నిలువరించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత అన్నారు. కోల్‌కతాలో వైద్యురాలిపై దాడిని ఖండిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఆదివారం టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం, మైస శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు ఐలయ్య, రమేష్, జిల్లా కార్యదర్శి సువర్ణ పాల్గొన్నారు.

కురవి: కోల్‌కతాలో వైద్యురాలిపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం గుడిసెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ గంధసిరి జ్యోతిబసు, కొలిపాక వీరేందర్, నిమ్మశెట్టి మురళీ, అనిల్ పాల్గొన్నారు.

గార్ల: నిందితులను పట్టుకొని ఉరితీయాలని పీడీఎస్‌యూ మండల కార్యదర్శి మహేష్‌కుమార్ డిమాండ్ చేశాడు. ఈమేరకు ఆదివారం స్థానిక కస్తూర్బాగాంధీ పాఠశాలలో కొవ్వొత్తులతో వైద్యురాలికి నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యార్థినులు సంజన, శృతి, మేఘన, ప్రసన్న, స్వాతి, సంధ్య, ప్రతిభ, తదితరులు పాల్గొన్నారు.


తొర్రూరు రూరల్: కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

తొర్రూరు రూరల్: అత్యాచార ఘటనకు బాధ్యులైన వారిపై చర్య తీసుకుని, ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో ఆదివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో యువతికి తీవ్రగాయాలు

కురవి: రోడ్డు ప్రమాదంలో ఓ యువతికి తీవ్ర గాయాలైన సంఘటన కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో 365 జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. ఖమ్మం జిల్లా తిర్మలాయపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన తాటికొండ సత్యనారాయణచారి, అతని కుమార్తె విజయలక్ష్మి బైక్‌పై మరిపెడ మీదుగా బచ్చోడుకు వెళ్తున్నారు. కందికొండ శివారు బంజారా తండాకు చెందిన ఇస్లావత్ రమేష్ అనే వ్యక్తి మద్యం మత్తులో ముందు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో బైక్‌పై నుంచి తండ్రి సత్యనారాయణచారి, కుమార్తె విజయలక్ష్మీ కిందపడిపోయారు. విజయలక్ష్మీ నడుముకు తీవ్రంగా గాయమైంది. మహబూబాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు. బైక్‌ను ఢీకొట్టిన రమేష్ తన వాహనాన్ని అక్కడే వదిలేసి వెళ్లిపోతుండగా అయ్యగారిపల్లి గ్రామస్తులు పట్టుకుని కురవి పోలీసులకు అప్పగించారు.

ఘనంగా ముత్యాలమ్మ బోనాలు


మహబూబాబాద్ రూరల్: వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దంపతులు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని కొత్త బజారు ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు చేసి బోనం సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ సతీమణి ఉమ, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ దంపతులు పాల్గొన్నారు.

బయ్యారం: జంట గ్రామాలైన బయ్యారం, రంగాపురం గ్రామాల్లో కొలువుదీరిన గ్రామదేవత ముత్యాలమ్మ బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు మధుకర్ రెడ్డి, వెంకటనారాయణ, కోటయ్య, మల్లయ్య పాల్గొన్నారు.


బయ్యారంలో..


డోర్నకల్‌లో..

డోర్నకల్: శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం డోర్నకల్‌తోపాటు పలుగ్రామాల్లో ముత్యాలమ్మతల్లికి బోనాలు చెల్లించుకున్నారు. స్థానిక గాంధీసెంటర్‌లోని ముత్యాలమ్మ తల్లి ఆలయంలో వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు కుటుంబ సభ్యులతో బోనాలు చెల్లించుకున్నారు.

విద్యుత్ మోటార్ల చోరీ

కొత్తగూడ: పొలానికి నీరు పారించే విద్యుత్ మోటార్‌ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసిన సంఘటన మండలంలోని వేలుబెల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. బాధిత రైతు పెనక సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. కత్తెర్ల వాగు సమీపంలో బావిపై టూ పేస్ విద్యుత్ మోటార్ బిగించి ఉదయం మొక్కజొన్న చేనుకు నీరు పారించాడు. అనంతరం మోటార్ ఆపి భోజనం చేసేందుకు ఇంటికి వచ్చి వెళ్లే సరికి మోటార్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. మోటార్ విలువ సుమారు రూ.20వేలు ఉంటుందని వివరించాడు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన మహిళా రైతు ఇరుప జయమ్మకు చెందిన విద్యుత్ మోటార్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు.

సీమపందులు..

బయ్యారం: సీమపందులు చోరీ చేసిన సంఘటన శనివారం రాత్రి బయ్యారంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాలు.. బయ్యారానికి చెందిన కొమిరె స్వామి 8 సీమపందులను దామెర చెరువు ప్రాంతంలో పాక వేసి సాదుకుంటున్నాడు. రాత్రి పాకలో ఉన్న 7 సీమపందులను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. సుమారు 2.50 లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితుడు పేర్కొన్నారు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

చికిత్స పొందుతున్న బాలిక మృతి

నర్సింహులపేట: మండలంలోని ఓ శివారు గ్రామానికి చెందిన బాలిక ఖమ్మంలోని కాలేజీలో డిప్లొమా చదువుతుండగా, కాలేజీకి చెందిన ఓ విద్యార్థి వేధింపులకు గురిచేయడంతో నాలుగు రోజుల క్రితం ఇంటికి వచ్చి పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బాలిక చికిత్స పొందుతూ ఆదివారం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రిలో మృతి చెందింది. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని 15మందికి ఆదివారం సుమారు రూ.6లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కాలా సుమేర్‌చంద్‌జైన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మాదా శ్రీనివాస్, ఎల్లావుల హరికృష్ణ, ఖాదర్‌బాబా, తారాచంద్, మహేష్, ఫరీద్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కురవి: మండలంలోని రాజోలు శివారు బాలుతండాలో భూక్య వీరన్న మృతి చెందడంతో బాధిత కుటుంబానికి విజయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థికసాయాన్ని ఫౌండేషన్ బాధ్యులు ఆదివారం అందజేశారు.

నూతన కమిటీ ఎన్నిక

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ ట్రాక్టర్స్ ఓనర్స్ డ్రైవర్స్ యూనియన్ పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి.అజయ్‌సారథిరెడ్డి ఆదివారం తెలిపారు. అధ్యక్షుడిగా మిర్యాల మల్లికార్జున్, కార్యదర్శిగా గండికోట నరసింహా, ఉపాధ్యక్షుడిగా శివ, సహాయ కార్యదర్శులుగా సుధాకర్, కె.కృష్ణ, కోశాధికారిగా సతీష్ ఎన్నుకున్నట్లు తెలిపారు.

రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు

గార్ల: పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు గార్ల వర్తకసంఘం భవనంలో నిర్వహించిన పోలింగ్ కేంద్రంలో గార్ల, డోర్నకల్ మండలాలకు చెందిన పద్మశాలీ కులస్తులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 77శాతం ఓట్లు వేసినట్లు ఎన్నికల అధికారి బేతి వెంకటేశ్వర్లు తెలిపారు.

'వయ్యారిభామ'పై అవగాహన

మహబూబాబాద్ రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'వయ్యారిభామ' అవగాహన వారోత్సవాల్లో భాగంగా మండలంలోని మల్యాల జేవీఆర్ ఉద్యాన పరిశోధన కేంద్రంలో ఆదివారం రైతులకు అవగాహన కల్పించారు. వయ్యారిభామ కలుపు మొక్కల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, పంటపొలాలు, కూరగాయ పంటలలో జరిగే నష్టాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈఓ శేఖర్, పాషా పాల్గొన్నారు.

ప్రపంచశాంతికి సౌభ్రాతృత్వమే మూలం



మహబూబాబాద్ రూరల్: ప్రపంచ శాంతికి సౌభ్రాతృత్వమే మూలమని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయం కేంద్ర ఇన్‌చార్జ్ రాజయోగిని సుజాత అన్నారు. జిల్లా కేంద్రంలో రాఖీ పండుగను సుజాత ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్, రూరల్ ఎస్సై వి.దీపిక, నిమ్మ శ్రీనివాస్, వైద్యులు భీంసాగర్, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేనా మండల అధ్యక్షుల ఎన్నిక

గార్ల: మండలంలోని అంజనాపురం గ్రామానికి చెందిన గూగులోత్ సాయికుమార్‌ను సేవాలాల్ సేనా మండల అధ్యక్షుడిగా నియమిస్తూ ఆదివారం సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు భూక్యా సంజీవ్‌నాయక్ ఆయనకు నియామకపు పత్రాన్ని అందజేశారు.

అధ్యక్షుడిగా సురేష్

చిన్నగూడూరు: సేవాలాల్ సేన మండల అధ్యక్షుడిగా మండలంలోని మేఘ్యాతండాకు చెందిన బాదావత్ సురేష్‌ను నియమించినట్లు సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మురళీ ఆశయాలు సాధిస్తాం..

కొత్తగూడ: నూతన ప్రజాస్వామిక విప్లవ సాధన కోసం అమరుడైన మురళీ ఆశయాలు సాధిస్తామని ఐఎఫ్‌టీయూ మండల కార్యదర్శి రాజమల్లు అన్నారు. మురళీ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సంస్మరణ సమావేశం నిర్వహించారు.

నెహ్రూసెంటర్: మురళీ ఆశయాల సాధనకు పోరాటాలు చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మురళీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. నాయకులు యాకయ్య, వెంకటేశ్వర్లు, రాజు, యాకయ్య పాల్గొన్నారు.

30 క్వింటాళ్ల బెల్లం పట్టివేత

మరిపెడ రూరల్: అక్రమంగా తరలిస్తున్న 30క్వింటాళ్ల నల్లబెల్లం, 50కిలోల పటికను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఎస్సై సతీష్ ఆదివారం తెలిపాడు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా మూన్యానాయక్‌తండాకు చెందిన బానోతు రాంకోటి అనే వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు నుంచి నల్లబెల్లం, పటికను ఓ ట్రాలీ ఆటోలో మండలానికి తరలిస్తున్నాడు. ఈక్రమంలో మరిపెడ పోలీసులు తనిఖీ నిర్వహిస్తుండగా ఆటోలో తరలిస్తున్న నల్లబెల్లం, పటికను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. బెల్లం తరలిస్తున్న బానోతు రాంకోటిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


మరిపెడ: గురువులతో పూర్వ విద్యార్థులు

మరిపెడ/మరిపెడ రూరల్: మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో 2006-2011 సంవత్సరం విద్యనభ్యసించి ఎస్సెస్సీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని భార్గవి ఫంక్షన్ కలుసుకున్నారు. నాటి గురువులను సత్కరించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు అజ్మీర అశోక్, మోహన్, సుమన్, సురేష్, శ్రీకాంత్, రాజేందర్ పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని గీతాంజలి హైస్కూల్‌కు చెందిన 2003-04 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వవిద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.